# సిసి రోడ్లను కమ్మేసిన చిల్ల చెట్లు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగష్టు 24**



కొనకనమిట్ల మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో సీసీ రోడ్లు ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి.రాకపోకలకు సులభతరం కావాలనే ఉద్దేశంతో వేసిన రోడ్లు ఇప్పుడు చిల్ల చెట్లు,ముళ్లపొదల అడ్డుకట్టలో చిక్కుకుని రహదారులే రాకపోకలకు అడ్డుగా మారాయి.ప్రజలు నడవడమే కష్టంగా మారగా,వాహనాలపై ప్రయాణించడం మరీ కష్టసాధ్యమైంది.గ్రామస్థులు పలుమార్లు పంచాయితీ కార్యదర్శిని కలసి సమస్యను వివరించినా నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వడమే కాక ఎవరికి చెప్పుకున్న ఒరిగేదిమి లేదని సమాధానం ఇవ్వడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా గ్రామాన్ని పరిశీలించి రోడ్లపై పెరిగిన చెట్లు,పొదలు తొలగించి శుభ్రం చేయాలని,పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెన్ పవర్ ప్రకాశం

## మార్కాపురంలో ప్లాస్టిక్‌పై నియంత్రణ కరువు

## విచ్చలవిడిగా పాలిథీన్ కవర్లవినియోగం

## ప్రభుత్వ నిబంధనలకు తూట్లు -అవగాహన కల్పించే నాధుడే కరువు

## చోద్యం చూస్తున్న యంత్రాంగం-ప్రజలలో కొరవడిన చైతన్యం

# ప్లాస్టిక్ నిషేధం తూచ్...!

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ ఆగస్టు 24**

ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. అంతేకాదు దానిని వినియోగిస్తున్న ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేస్తోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న కవర్లు వాడటంతో జరిగే అనర్థాలపై అవగాహన కరువైంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు మొత్తుకుంటున్నా వినియోగదారులు ప్రజలు పట్టించుకున్న పాపాన పోలేదు. పాలిథీన్ కవర్లపై ప్రజల్లో అవగాహన లోపించడం, దానిని వినియోగిస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో తెలిపేవారు మార్కాపురంలో కానరావడం లేదు. ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారులు నిర్లక్ష్యంతో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నివారణ సాధ్యపడటం లేదు.మార్కాపురంలో నిత్యం దుమ్ముధూళితో ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు ప్లాస్టిక్ భూతం వెంటాడుతోంది. అయితే ప్లాస్టిక్ వాడకంపై అధికారులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి ఉంది. కానీ మున్సిపాలిటీ అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్లాస్టిక్‌పై అధికారులు దృష్టి పెట్టలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వ నిబంధనలకు గండి..:** గుడికి, బడికి వెళ్లినా, బజారుకు, కిరాణం షాపుకు, హోటల్స్‌కు పోయినా మార్కెట్‌కు వెళ్లినా ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ కవర్లతో దర్శనం ఇస్తున్నారు. అంతలా ప్రస్తుతం మానవ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైంది. మానవాళితో పాటు పర్యావరణానికి కీడు చేస్తున్న ప్లాస్టిక్ (ఒక్క సారి వాడి పారేసే వివిధ రకాల వస్తువులను) బ్యాన్ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. దీనిని వెంటనే వాటిని నిషేధించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే 75 మైక్రాన్లలోపు మందం గల ప్లాస్టిక్‌ను వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నా వ్యాపారులు, ప్రజలు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం 120 మైక్రాన్ల మందం ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగించకూడదని ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను ఎవరు పాటించడం లేదు.

**పెరిగిన ప్లాస్టిక్ వినియోగం..:** మార్కాపురం దినదినాభివృద్ధి చెందుతోంది. ఈ క్రమంలో వ్యాపారాలు పెరిగిపోయాయి. దీంతో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. గ్రామాల్లో, పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను కిరాణం, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, పండ్ల దుకాణాలు, తోపుడుబండ్లు, చిరువ్యాపారులు, చికెన్, మటన్‌షాపులు, చేపలు విక్రయించే వారు, బియ్యం షాపుల యజమానులు, వర్తక వాణిజ్య వ్యాపారులు తమ నిత్య లావాదేవీల్లో ప్లాస్టిక్‌ను అడ్డుఅదుపు లేకుండా వినియోగిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుంది. 75 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వ్యాపారులు పట్టణంలో గ్రామాలలో, విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రజలు వాటిని వినియోగిస్తున్నారు. దీంతో నిషేధిత ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయింది. దీనిని నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. క్యారీ బ్యాగులు, బెలూన్స్, ఐస్‌క్రీం స్పూన్స్, ప్లాస్టిక్ ఫోర్క్స్, ఇయర్ బడ్స్‌స్టిక్స్, ఫ్లెక్సీలు (100 మైక్రాన్ల పరిమాణంలోపు), స్వీట్‌బాక్స్ ప్యాకింగ్ కవర్లు, సిగరెట్ ప్యాకెట్స్, వాటర్‌బాటిళ్లు, డిస్పో గ్లాసులను నిషేధించాల్సిన అవసరం ఉన్నప్పటికీ అవి కోనుగోళ్లు, అమ్మకాలు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పర్యావరణాన్ని శాసిస్తూ మానవాళికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్‌ను బ్యాన్ చేయడం సాధ్యపడే అవకాశం కనిపించడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలేవి..?..:** సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తే వాటి స్థానంలో జూట్ బ్యాగులను, క్లాత్ బ్యాగులను అందుబాటులో ఉంచాలి. అయితే అలాంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఎవరూ చూపడం లేదు. సేంద్రియ పత్తి, వెదురు, చెక్క, మట్టి పింగాణీ, ప్రకృతిలో త్వరగా కలిసిపోయే ప్లాస్టిక్‌తో చేసిన వస్తువులను వాడాలి. మట్టి, పింగాణీ పాత్రలను ఆహారం నిల్వ చేయడానికి వినియోగించుకోవచ్చు. ప్రకృతిలో త్వరగా కలిసిపోయే కంపోస్టబుల్ కవర్లను చెత్తబుట్టల్లో వాడే కవర్లుగా, కాగితపు కప్పులకు వాడే పైపూతగా, పండ్లు, ఆహార పదార్థాలు, హోటళ్లలో పార్సిళ్లకు, పంటపొలాల్లో మట్టిని కప్పేందుకు తదితర వాటికి వీటిని వాడుకోవచ్చు. అయితే ప్రస్తుతం వీటి తయారీలు దేశంలో ఎక్కడా కనిపించడంలేదు. మొత్తం ప్లాస్టిక్ మయం అయ్యింది. ప్లాస్టిక్ మహమ్మారిని అరికట్టాలంటే ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**మృత్యువాత పడుతున్న మూగజీవాలు..:** ప్రజలు వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై డేయడంతో అవితిన్న మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు తిండిసరిగా దొరకక పోవడంతో ప్రజలుపడేసే కవర్లలోని పండ్లను తినేందుకు వచ్చి పండ్లతో పాటు కవర్‌ను తింటున్నాయి. దీంతో పశువుల కడుపులోకి వెళ్లిన ప్లాస్టిక్ విషంగా మారి అవి మృత్యువాత పడటం ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణంతోపాటు మనుషులకు, మూగ జీవాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. నిషేధిత ప్లాస్టిక్‌పై కఠినమై చర్యలు చేపట్టి, దాడులు నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు...:** మార్కాపురం నియోజకవర్గంలో 4 మండలాలు ఉన్నాయి. ఆయా మండల కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లో సైతం విచ్చలవిడిగా దుకాణాలు



వెలుస్తున్నాయి. ఏ దుకాణంలో చూసినా.. ప్లాస్టిక్ బ్యాగులే దర్శనమిస్తాయి. పైగా ప్రజలు కూడా క్యారీ (జూట్) బ్యాగులు తీసుకువెళ్లడం మరిచిపోయారు. అయితే అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం పూర్తిగా విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. అయితే ఇప్పటికైనా అధికారులు నియోజకవర్గస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పుగా ఉన్న ప్లాస్టిక్, పాలీతిను కవర్ల వినియోగాన్ని నియంత్రిచాల్సిన బాధ్యత అధికారులతో పాటు ప్రజలకు కూడా ఉంది.

## కూటమి ప్రభుత్వంపై

# వైకాపా దుష్ప్రచారం తిప్పి కొట్టండి

*- తెదేపా శ్రేణులకు గుమ్మడి సంధ్యారాణి పిలుపు*









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 24**

ఎన్నికల మేనిఫెస్టో లో కూటమి పార్టీలు ఇచ్చిన హామీల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంత కష్టంగా ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీలను అమలు చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలను అమలు చేయడం లేదని కూటమి ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం సరికాదని, వైకాపా దుష్ప్రచాలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం స్థానిక పిఏజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగినది. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా ఒంగోలు పార్లమెంట్ టిడిపి కమిటీ తోపాటు ఇతర అనుబంధ సంఘాల కార్యవర్గాలను సమన్వయంతో ఏకాభిప్రాయంతో ఎన్నుకోవాలని సంధ్యారాణి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వార్డు సభ్యుడి నుండి జడ్పిటిసి సభ్యుడి వరకు అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేసే వారికి కార్యవర్గంలో స్థానం కల్పించాలని పదవులు పొందిన నేతలు కూడా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని అందర్నీ కలుపుకొని పోవాలని ఆమె పేర్కొన్నారు. ఒంగోలు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ తో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో సమైక్యంగా ఏకాభిప్రాయంతో పార్లమెంటు నూతన కార్యవర్గం తో పాటు అనుబంధ సంఘాలను ఎంపిక చేసుకుందామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పార్టీ అభివృద్ధి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను జనార్ధన్ కోరారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పార్టీ పరిశీలకులు కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ కుమార్ రెడ్డి, తెదేపా దర్శి, ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మద్యం మత్తు...

# అధికారులు నిద్ర మత్తు...





### మాముళ్ళు ఇస్తే మద్యం జోరుగా..

### ఇవ్వకపోతే తనిఖీలు జోరుగా..

### డే - నైట్ టెన్షన్ లేదు - మద్యం అమ్మకాలకు టైమింగ్ లేదు

**కొనకనమిట్ల పెన్ పవర్ ఆగష్టు 24 :**

కొనకనమిట్ల మండలంలోని పలు గ్రామాల్లో మద్యం విక్రయాలు ఆపలేని స్థాయికి చేరుకున్నాయి.ప్రభుత్వం అనుమతించిన మద్యం దుకాణాలకే పరిమితం కావాల్సిన అమ్మకాలు ఇప్పుడు ప్రతి వీధిలో,ప్రతి మూలలో జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.మరికొన్ని గ్రామాలలో వేలంపాటలు నిర్వహించి ఆ గ్రామాలలో ఒక్కరే మద్యం అమ్మకాలు విక్రయించేలా నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం.ఏది ఏమైనా మద్యం సీసా కొరకు ఇప్పుడు షాపుకే వెళ్ళాల్సిన అవసరం లేదు కేవలం ఫోన్ చేస్తే చాలు కొన్ని నిమిషాల్లో సీసా ఇంటి గుమ్మం ముందు ప్రత్యక్షమవుతుంది.ఎప్పుడైనా ఎక్కడయినా సీసా అందుబాటులోకి వచ్చేలా గ్రామాల్లో వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం గమనార్హం.ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్లకి భిన్నంగా ఒక్కో మద్యం సీసాపై రూ.20 నుండి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తు గ్రామాల్లో మద్యం తాగే వారి జేబులకు చిల్లు పెడుతున్నారు.ఇది నిబంధనలకు విరుద్ధమైనప్పటికీ ఏ అధికారులు స్పందించడం లేదు.చట్టపరంగా మద్యం అమ్మకానికి నిర్దేశించిన సమయాలను లెక్క చేయకుండా పగటి పూటే కాదు రాత్రి సైతం విక్రయాలు ప్రతి గ్రామంలో యథేచ్ఛగా జరుగుతున్నాయి.గ్రామాల్లో కొందరు వ్యాపారులు సాయంత్రం 6 గంటల తర్వాతే అసలు వ్యాపారం మొదలవుతుందని చెప్పుకునేంత దారుణంగా పరిస్థితి మారిపోయిందనీ మండలంలోని ప్రజలు అంటున్నారు.గ్రామాల్లో ఈ మేరకు మద్యం దందాలు బహిరంగంగా సాగుతుండటంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.అధికారులు రికార్డులో నమోదుకు ఒకటి,రెండు చోట్ల తూ తూ మంత్రంగా తనిఖీలు జరిపి తిరిగి వెళ్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎక్సైజ్ శాఖ,పోలీసు శాఖలు వీటిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందా లేక ఏదైనా అజ్ఞాత ఒప్పందం ఉందా అనే చర్చలు తెరపైకి వస్తున్నాయి.

**అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి...:** గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలపై సంబంధిత శాఖల అధికారులు కఠినంగా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అక్రమ మద్యం షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మద్యం షాపులు మూసివేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సత్సంగాన్ని మించిన సాధన లేదు

## - మాజీ మంత్రి మానుగుంట మహీధరరెడ్డి






**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 24**

సాయి సత్సంగాన్ని మించిన సాధన మరొకటిలేదని, సాయి తత్వాన్ని విస్తృత ప్రచారం కల్పించాలని,ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికను అలవరచు కోవాలని మాజీమంత్రి మానుగుంట మహీధర రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానంలో శ్రీసద్గురు సాయి సేవాసమితి, శ్రీషిరిడి సాయిబాబా దేవస్థానం సంయుక్తంగా నిర్వహించిన సత్సంగ కార్యక్రమంలో సాయి టి.వి నిర్వాహకులు అనిల్ కుమార్, శ్రీమతి సాయి వాహిని సాయి తత్వం – మానవత్వం, సాయి మార్గంలో మహిళా శక్తి అనే అంశాల గురించి సత్సంగ కార్యక్రమంలో వివరించారు. ఈసందర్భంగా సద్గురు సాయి సేవా సమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సాయిబాబా దేవస్థానాల్లో సత్సంగ కార్యక్రమాలతో పాటు సేవాకార్యక్రమాలును కూడా సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. సాయి టివి అనిల్ కుమార్ సాయి సచ్చరిత్ర సారాంశము పారాయణం చేయడంతో పాటు అందులోని సాయి తత్వాన్ని భక్తులు అనుసరించాలన్నారు. సాయి టివి అనిల్ కుమార్ శ్రీమతి సాయి వాహినిలను దేవస్థానం కమిటీ, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం శాలువా, మెమెంటో తో సత్కరించారు.



కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశి రెడ్డి, కేటీఆర్ టెక్నో స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి, జాతీయ ఆర్య వైశ్య సత్రాల సముదాయం చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, సాయిబాబా దేవస్థానం కమిటీ అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కోశాధికారి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, కమిటీ ఉపాధ్యక్షులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మండ్లా వెంకటేశ్వర్లు, వీసీ



రామశాస్త్రి, శ్రీ రాం మురళి, బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు , పెద్దన్న, పుల్లారెడ్డి, నార్లపాటి సాంబశివరావు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనిల్ కుమార్



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 24**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి షేక్ గౌస్ బాషా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, సామి రాజా, షేక్ అల్లా బకాష్ తో పాటుపలూరు దేశం నాయకులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్ల నిర్వాహకులు బార్ పాలసీపట్ల అవగాహన కలిగి ఉండాలి

### ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగరాజు



**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 24**

రెస్టారెంట్ల యజమానులు బార్ పాలసీ పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత నాగరాజు చెప్పారు. ఆదివారం నాడు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన రెస్టారెంట్ల యజమానుల సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ల యజమానులతో పాటు ప్రతి ఒక్కరూ బార్ పాలసీలో అర్హులేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం రెస్టారెంట్లు నిర్వహిస్తున్న యజమానులు బార్ పాలసీని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. రెస్టారెంట్ల యజమానులకు ఈ అవకాశం సువర్ణావకాశముగా ఆయన అభిప్రాయపడ్డారు. బార్ పాలసీ కోసం రెస్టారెంట్ల యజమానులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. అలాగే దరఖాస్తు చేసుకునే విధి విధానాల గురించి కూడా డిప్యూటీ కమిషనర్ నాగరాజు అర్థమయ్యే రీతిలో రెస్టారెంట్ల యజమానులకు వివరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి అరుణ కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 24**

మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, యువ తెలుగుదేశం నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి. విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో అట్టహాసంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి, ముళ్ళ కుద్దూస్ తదితరుల ఆధ్వర్యంలో విగ్నేష్ రెడ్డి బర్త్ డే వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద విగ్నేష్ రెడ్డి బర్త్ డే కేక్ ను తెలుగుదేశం నాయకులు కట్ చేసి, అందరికీ పంచి పెట్టారు. అలాగే అల్పాహారం పంపిణీ చేశారు. అదేవిధంగా పంచాయతీ పారిశుద్ధపు కార్మికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తు తెలుగుదేశం నాయకుడు కందుల విగ్నేష్ రెడ్డి గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కందుల ఆశయాలకు అనుగుణంగా, కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, విగ్నేష్ రెడ్డి అనతి కాలంలోనే గుర్తింపు కలిగిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంధాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలి



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గ్రంధాలయాలను నేటి యువత సద్వినియోగం చేసుకొని విజ్ఞాన సంపార్జనచేసుకోవాలని గ్రంధపాలకురాలు ప్రసన్నకుమారి పేర్కొన్నారు. శాఖా గ్రంథాలయంలో ప్రతి ఆదివారం నాడు చదవడం మాకిష్టం అనే కార్య క్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు అందులో భాగంగా విద్యార్థిని , విద్యార్థులకు ఆదివారం నాడు క్యారమ్స్ చదరంగం పోటీలునిర్వహించారు ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి నాగ చెరితేష్ రెండో బహుమతి హర్షిత్ మూడో బహుమతి సుహిత్ జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి ప్రచేతన్ రెండవ బహుమతి హర్షిత్ రెడ్డి మూడవ బహుమతి సిరి వెన్నల లకు సాయి శర్మ ఆధ్వర్యంలో బహుమతులలో పంపిణీ చేశారు. సందర్భంగా హన్విత మొబైల్ యజమాని జి.సాహితి బాల బాలి కలకు పండ్లును పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో గ్రంధ పాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి కార్యదర్శి ఎస్ డి.ఫరూఖ్ విశ్రాంత ప్రధానో పాధ్యాయులు బి.ఓబులేష్ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి నారాయణరెడ్డి. జుబేర్ హులేష్ తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 24**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం,ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంగిశెట్టి పీరయ్య నాయుడు, చావా సుబ్బయ్య, పోకల మాల్యాద్రి, ఆలా లక్ష్మయ్య, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బండారు దేవదాసు అకాల మరణం బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 24**

బండారు దేవదాసు అకాల మరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ,విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు .సి ఎస్ పురం గ్రామం విఆర్ నగర్ కు చెందిన బండారు దేవదాసు నంద్యాల వద్ద రహదారి ప్రమాదంలో మృతి చెందాడు .విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఫోన్ లో దేవదాసు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు .ఈ సంధర్భంగా మాట్లాడుతూ తనను ఎప్పుడు కలిసినా ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవాడని గుర్తు చేసుకున్నారు .దేవదాసు మృతి పట్ల సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతిని తెలియజేశారు.

## తుమ్మగుంట గ్రామంలో ఘనంగా విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 24**

మండలంలోని తుమ్మగుంట గ్రామంలో ఆదివారం నాడు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విగ్నేష్ రెడ్డి బర్త్ డే కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో తుమ్మగుట్ట గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతోపాటు మండల దేశం పార్టీ ఎస్సీ నాయకులు జ్యోతి మల్లికార్జున, మైనారిటీ విభాగపు యువ నాయకులు షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### - కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 24**

కనిగిరి పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మునిసిపల్ కమీషనర్ పి కృష్ణ మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలు ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం రసాయనాలు, హానికరరంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ లతో తయారు చేసిన వినాయక విగ్రహాలను వాడవద్దన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితం అవుతుందని తెలిపారు. పుర ప్రజలు మట్టి విగ్రహాలను వాడి వాతావరణం కాలుష్యం కాకుండా చూడాలని కమీషనర్ కోరారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర మహాసభలు

## - మహాసభలను ప్రారంభించిన సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు కామ్రేడ్ వహీదా పర్వీన్

## - ఆహ్వాన సంఘం ఉపన్యాసం అందించిన అన్న నల్లూరి


















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 24**

సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఎస్ జి వి ఎస్ కళ్యాణ మండపం ఆవరణంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ నల్లూరి అంజయ్య ప్రాంగణంలో కామ్రేడ్ పూల సుబ్బయ్య సభ వేదికపై ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అధ్యక్షవర్గం గా జెవివి సత్యనారాయణమూర్తి, దుర్గ భవాని, కృష్ణ చైతన్య, జాఫర్, ఎం ఎల్ నారాయణ, సత్యనారాయణ, నాజర్ జి వ్యవహరించారు. మృత వీరుల స్థూపాన్ని మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్రశేఖర్ ఆవిష్కరించి, మృత వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృత వీరులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తో పాటుగా రాష్ట్ర, జాతీయ, జిల్లా సముతుల నాయకులతోపాటు మహాసభ ప్రతినిధులు మృత వీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్ను సిపిఐ జాతీయ సమితి నాయకులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రారంభించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుని పలుకులుగా నల్లూరి వెంకటేశ్వర్లు( అన్న) మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నిర్వహించేందుకు అవకాశం కల్పించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కాకలు తీరిన పార్టీ నాయకులు చైతన్యంతో ఉత్సాహంతో ఉరకలేసే యువతరం కార్యకర్తలు ఒంగోలు నగరానికి రావడం సంతోషదాయకమని పేర్కొన్నారు. మూడు వెనుకబడిన ప్రాంతాలను తీసుకొని అభివృద్ధి లక్ష్యంగా 1970లో స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో ప్రకాశం జిల్లా ఏర్పడిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మార్కాపురం పలకలు, చీమకుర్తి గ్రానైట్, ఒంగోలు గిత్త జిల్లా ప్రత్యేకతలు అన్ని పేర్కొన్నారు. అయితే అనుకున్న స్థాయిలో జిల్లా అభివృద్ధి జరగలేదని, ఇప్పటికీ ఉపాధి కోసం జిల్లా ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస పోవటం పరిపాటిగా మారిందన్నారు. జిల్లాలో ప్రధాన సమస్య సాగు తాగు నీరు అన్నారు. దీనిని అధిగమించటానికి కామ్రేడ్ పూల సుబ్బయ్య పోరాట ఫలితంగా వెలుగొండ ప్రాజెక్టు కు శంకుస్థాపన చేశారన్నారు. పూల సుబ్బయ్య పోరాట పటిమను గుర్తుచేస్తూ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు కామ్రేడ్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుగా నామకరణం చేశారన్నారు. 29 సంవత్సరాలుగా ప్రాజెక్టు పనులు నత్త నడక సాగుతున్నాయన్నారు. ప్రకాశం జిల్లా పోరాటాల గడ్డ అన్నారు. ఒంగోలు ప్రాంతంలో అమరవీధులు మాదాల నారాయణస్వామి, నల్లూరి అంజయ్య, సివి రాఘవయ్య ప్రసిద్ధులు అన్నారు. కళా రంగంలో మాదాల రంగారావు, టి కృష్ణ, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, వందేమాతరం శ్రీనివాస్, చంద్ర నాయక్ వంటి ఆణిముత్యాలను అందించిన జిల్లా ప్రకాశం జిల్లా అని పేర్కొన్నారు. మహాసభలను సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు కామ్రేడ్ వహీదా పర్వీన్ ప్రారంభిస్తూ ప్రస్తుతం పార్టీ మాజీ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతితో భాద లో ఉందన్నారు. గొప్ప నాయకుడ్ని కోల్పోయామన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ లో సభ్యులుగా కొనసాగుతున్నందుకు మనమంతా గర్వపడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ ఎల్లప్పుడు పోరాటాలతో, ఉద్యమాలతో పేద ప్రజలు, కార్మికులకు అండగా ఉద్యమాలను చేస్తూ, సైంటిఫిక్ గా ఆలోచిస్తూ ముందుకు నడుస్తుంది అన్నారు. ఆర్ ఎస్ ఎస్ ఏనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. బ్రిటిష్ వారికి తొత్తులుగా మారి స్వాతంత్ర సమరయోధులను ఇబ్బందులు పెట్టిన ఆర్ఎస్ఎస్ నాయకులు అని గుర్తు చేశారు. అలాంటి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలైన బిజెపి నేడు దేశంలో పాలన సాగిస్తుందన్నారు. ఎర్రకోటపై స్వాతంత్ర దినోత్సవం నాడు ప్రధాని మోడీ స్వతంత్ర సమర యోధులను తలుచుకోకుండా కేవలం ఆర్ఎస్ఎస్ నాయకుడైన సావర్కర్ ను పొగడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తీసుకువచ్చేందుకు బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సురవరం మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మతోన్మాద పార్టీలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయంగా ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు.ట్రంప్ టారిఫ్ ల పేరుతో పేరుతో దేశంపై దాడి చేస్తున్నారన్నారు. రష్యా, చైనా, భారత్ ఏకమైతే అమెరికా ఆధిపత్యాన్ని కొల్లగొట్టలేమా అని ప్రశ్నించారు. పెహల్గాం యుద్ధాన్ని ట్రంప్ ఆపమంటేనే మోడీ ఆపాడని పేర్కొన్నారు. దేశ ప్రజలకు అండగా అమెరికాకి వ్యతిరేకంగా మోడీ ట్రంప్ ని ప్రశ్నించే దమ్ము లేదా అన్నారు. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ను లొంగ తీసుకొని ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్యం పై దాడి అన్నారు. 30 రోజులు జైలులో ఉంటే పదవులు పోయే చట్టం చేస్తున్నామని ప్రతిపక్ష పార్టీలను బిజెపి బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. మోడీ బాటలోనే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూడా పాలన సాగిస్తున్నారు. మనువాదుల ఎజెండాను టిడిపి, జనసేన భుజానికి ఎత్తుకున్నాయన్నారు. ప్రశ్నించడానికి పుట్టిన పార్టీ జనసేన అని చెప్పిన పవన్ కళ్యాణ్ ప్రశ్నించడం మానివేశారన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగా వైసిపి విఫలమైందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మాట్లాడుతూ నాడు జగన్, నేటి చంద్రబాబు నాయుడు ప్రజలను గాలికి వదిలేసి పాలన సాగిస్తున్నారు. కార్పొరేట్ శక్తులను వెంటవేసుకొని దోచిపెడుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించిన సిపిఐ జాతీయ నాయకులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ వెంకయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో రైతులకు చెందిన 18 వందల ఎకరాల భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటే 1200 రోజులపాటు పోరాటం చేసి తిరిగి భూములను సాధించుకున్నామన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు కరేడులో 8500 ఎకరాల భూమిని లాక్కున్నారని, భూమి రైతులకు దక్కేవరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ చెట్టు నీడలో పెరిగిన కారణంగా తాను ఈరోజు నాయకుడిగా ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలు పోరాటంలో అండగా ఉండటంతో పాటుగా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈపాటికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి అనేక పర్యాయాలు లేఖలు రాసిన సంగతిని గుర్తు చేశారు. సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్,చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కోశాధికారి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కళారూపాలు, బుర్రకథ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మహా టీవి ఎండి మారెళ్ళ వంశీకృష్ణ , సిపిఐ కేంద్ర సమితి సభ్యురాలు అక్కినేని వనజ, ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు మాదాల రవి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పొదిలిలో సైక్లింగ్ చేసిన సీఐ, ఎస్సై




**పొదిలి, పెన్ పవర్, ఆగస్టు 24**


పొదిలిలో ఆదివారం నాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన లు సైక్లింగ్ నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసు యూనిఫామ్ ధరించి శాంతిభద్రతలను కాపాడే పోలీసు అధికారులు సివిల్ డ్రెస్సులో సైకిల్ తొక్కుతూ పట్టణ పురవీధుల్లో కనిపించడం పలువురికి వింతగా తోచింది. ప్రజల్లో చాలామంది సైకిల్ తొక్కుతున్న ఇరువురు యువకులను సాదా వ్యక్తులనుకున్నారే తప్ప, శాంతిభద్రతలను కాపాడే పోలీస్ అధికారులని అస్సలు అనుకోలేదు. తర్వాత పోలీస్ అధికారులుగా గుర్తించిన ప్రజలు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం సైక్లింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. శారీరక దృఢత్వం కోసం కాలుష్యాన్ని నివారించడానికి సైక్లింగ్ ఎంతో ఉపయోగపడుతుందని సీఐ వెంకటేశ్వర్లు చెప్పారు. ఇదే విధానాన్ని ప్రజలు కూడా పాటించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులతో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# నేడు ఏఎంసి చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారం భారీగా ఏర్పాట్లు

## పాల్గొనున్న పలువురు మంత్రులు, శాసనసభ్యులు







**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 24**

మార్కాపురం పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మాలపాటి వెంకట్ రెడ్డి గారు మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం జరగనుంది. శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆశీస్సులతో ఈ పదవిలో ఆయన అలంకరించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు,ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపారు. మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు, రైతులు ,క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామా, వార్డ్ కమిటీల సభ్యులు,మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రమాణ మహోత్సవం సందర్భంగా పట్టణమంతా ఫ్లెక్సీలతో నిండిపోయింది.

# సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ముత్యాల నారాయణరెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 24**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని ఆదివారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ప్రకాశం జిల్లా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు అనంతరం ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించినట్లు తెలిపారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేసినట్లు ముత్యాల నారాయణరెడ్డి అన్నారు.



# రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడని జయప్రదం చేయండి

## భవనిర్మాణ కార్మిక సంఘం.

## పోస్టర్ ఆవిష్కరిస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు.

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గిద్దలూరు యుటిఎఫ్ కార్యాలయంలో గిద్దలూరు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం బి నరసింహులు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు భవన ,ఇతర నిర్మాణ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ,భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి పథకాల అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి భవన ,ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి పథకాలు నిలుపుదల చేస్తూ జీవో నెంబర్ 12 14 ను తీసుకువచ్చిందని పేర్కొన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 12 ,14 రద్దుచేసి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని. కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి అయినా ఇప్పటికీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పనులు ప్రారంభం కాలేదని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ని, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి ని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ని కలిసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు పథకాలు అమలుగా లేదని తెలపటం జరిగిందన్నారు.




భవనిర్మాణ కార్మికుడిగా సంక్షేబోర్డులో పేరు నమోదు చేసుకొని కార్డు పొందిన కార్మికుడికి ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా, భార్య, లేక కూతురు కానుపైతే ఒక్కో కానుపుకు 20,000 చొప్పున రెండు కాన్పులకు సంక్షేప్ బోర్డు నుండి పథకాలు వర్తిస్తున్నాయని తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి పథకాలు అమలు కాకపోవడంతో అర్హత ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నారని తెలిపారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె నారాయణ పెయింటర్ సంఘం నాయకులు జే ఆబెల్ ,బాబురావు జి వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు డి తామస్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శాంతియుతంగా జరుపుకోవాలి

**మార్కాపురం డిఎస్పి నాగరాజు**





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఆగస్టు 24**

ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణం లో మాత్రమే పండుగ జరుపుకోవాలని మార్కాపురం డిఎస్పి నాగరాజు తెలిపారు. పట్టణంలోని నెహ్రూ బజార్ నందు గల శ్రీ షిర్డీ సాయి బాబా;కళ్యాణ మండపంలో మార్కాపురం సర్కిల్ పోలీసు వారి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మార్కాపురం డీఎస్పీ యు.నాగరాజు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా వీధుల్లో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల వద్ద డీజే కి పర్మిషన్ లేదని , ఎవరైనా డీజే ఏర్పాటు చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. విగ్రహాల వద్ద ఎక్కువ సౌండ్లతో ఆడియోలు పెట్టడం , మద్యం సేవించే ఇతరులను ఇబ్బందులు పెట్టే ప్రయత్నం ఎవరు చేసినా విగ్రహ కమిటీ వారూ బాధ్యులవుతారని చెప్పారు. నిమజ్జనం సాయంత్రం 6 గంటల లోపు పూర్తి చేసుకోవాలని రాత్రి సమయాల్లో నిమజ్జనాన్ని పూర్తిగా నిలిపివేస్తున్నామని తెలిపారు. అవకాశం ఉన్నంతవరకు వీధుల్లో ఏర్పాటు చేసే విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు పెట్టడానికి విగ్రహ కమిటీ వాళ్ళు ప్రయత్నం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు , పట్టణ ఎస్ఐ సైదు బాబు , రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పీవీ కృష్ణారావు , మార్కాపురం పట్టణ విగ్నేశ్వర సేవ సంఘం సభ్యులు, విగ్రహాల ఏర్పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత షుగర్ టెస్ట్ బీపీ క్యాంప్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 24**

గిద్దలూరు మండలంలోని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూరే నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ సత్యసాయి ప్రయాణికుల ప్రాంగణమునందు ఉచిత షుగర్ టెస్ట్, బీపీ క్యాంపు నిర్వహించారు ఈ ఉచిత మెడికల్ క్యాంపులో పట్టణ ప్రజలు భారీగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులు, ఆర్యవైశ్యులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూరే నాగేశ్వరరావు కోశాధికారి ఆరవీటీ చంద్రశేఖర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గర్రె పుల్లయ్య వైస్ ప్రెసిడెంట్ గర్రె వెంకట ప్రసాదరావు మోదాల మల్లికార్జునరావు ఉప కోశాధికారి సురే శ్రీనివాసరావు కార్యవర్గ సభ్యులు గర్రె వెంకట రంగ ప్రసాద్ చెక్క సత్యనారాయణ బలుసా లక్ష్మయ్య కొప్పరపు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## విజయ శిఖరాలను అధిరోహించిన టీచర్స్ అకాడమీ

**కనిగిరి ఆర్సీ ఇంచార్జ్ పెన్ పవర్ ఆగస్టు 24**

రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు కలల సాధనలో అగ్రగామిగా నిలుస్తూ ప్రకాశం జిల్లా టీచర్స్ అకాడమీ మరోసారి తన ప్రతిభను చాటుకుంది. తాజాగా వెలువడిన డీఎస్సీ (డిఎస్సీ) పరీక్షా ఫలితాలు అకాడమీ విజయ దుందుభి మోగించాయి. ముఖ్యంగా ఎస్జీటీ విభాగంలో జిల్లా ఫస్ట్ ర్యాంక్ లో నిలపడం ఈ విజయానికి నిదర్శనం. ఈ ఫలితాల్లో కనిగిరి మండలం పాలూరి వారి పల్లె గ్రామానికి చెందిన గాలి లావణ్య 94.08 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు దక్కించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ అభ్యర్థులకు విజయ ద్వారాలు తెరిచిన టీచర్స్ అకాడమీ భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి విద్యా రంగంలో తన వంతు పాత్ర పోషిస్తామని భరోసా వ్యక్తం చేసింది.



# కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## నియోజకవర్గంలో మిన్నంటిన సంబరాలు

## నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ ఆగస్టు 24**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్, పొదిలి పట్టణంలోని బస్టాండ్ ఎదుట కందులు విగ్నేష్ రెడ్డి 25 అడుగుల భారీ కటౌట్లను అభిమానులు ఏర్పాటు చేశారు. మార్కాపురం నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఫ్లెక్సీలు , అన్నదాన వితరణలు, కేక్ కటింగ్ లు తెలుగుదేశం కార్యకర్తలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తెలుగుదేశం కార్యకర్తలు కందులు విగ్నేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కందుల విగ్నేష్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని ఆయన మాతృమూర్తి కందుల వసంతలక్ష్మి స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల పాఠశాలలో ఉదయాన్నే అల్పాహారం స్వయంగా పిల్లలకు వడ్డించారు. నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, కందుల రోహిత్ రెడ్డి ,కందుల వేణుగోపాల్ రెడ్డి పట్టణంలోని గడియార స్తంభం వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం అల్పాహార వితరణ చేశారు.



అనంతరం కందుల వేణుగోపాల్ రెడ్డి మార్కాపురం లోని జనరల్ హాస్పిటల్ లో రోగులకు బ్రెడ్ లు ,పండ్లు పంపిణీ చేశారు. పట్టణ



అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో కందుల నారాయణరెడ్డి అభిమానులు, కందుల కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్మయ శ్రీగిరి బాలవిహార్ (సిఎస్బీ) రెండవ వారం విజయవంతం






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 24**

శ్రీగిరిలోని చిన్మయ మిషన్ మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహకారంతో ప్రారంభించిన చిన్మయ శ్రీగిరి బాలవిహార్ (సిఎస్బీ) కార్యక్రమం రెండవ వారం కూడా ఘన విజయం సాధించింది. ఈ వారాంతపు కార్యక్రమం పిల్లలకు ఆధ్యాత్మిక విద్యతో పాటు వినోదాన్ని పంచుతోంది. ఈ వారం సెషన్‌లో పిల్లలు ఆసక్తికరమైన కార్యకలాపాల్లో పాల్గొన్నారు. యోగా సెషన్‌లు, కళా కార్యక్రమాలు, మరియు సమూహ అభ్యాసాల్లో చురుకుగా పాల్గొంటూ, విలువైన జీవిత పాఠాలను నేర్చుకున్నారు. అధిక సంఖ్యలో వచ్చిన దరఖాస్తుదారులు ఈ కార్యక్రమం యొక్క విజయాన్ని, సనాతన ధర్మం పట్ల సమాజంలో ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నాయి. అదనపు ఎస్ పి కె.నాగేశ్వరరావు శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి విద్యార్థులను నిర్వాహకులను అభినందించారు. పిల్లలు రామాయణంలోని పాత్రలను చిత్రాలుగా గీసి తమ సృజనాత్మకతను, ఇతిహాసంపై తమకున్న అవగాహనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి, పిల్లల నైతిక విలువలను, మరియు మొత్తం శ్రేయస్సును పెంపొందించే లక్ష్యంతో సాగుతోంది. పిల్లలకు ఉచిత ఆధ్యాత్మిక తరగతులు అని తెలుపుతూ ఉన్న ఒక ప్రముఖ బ్యానర్, ఈ భాగస్వామ్యాన్ని తెలియజేసింది. ఇది యువ మనస్సులలో బలమైన విలువలను, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించబడింది. బాధ్యతాయుతమైన, సద్గుణ సంపన్నులైన పౌరులుగా ఎదగడానికి పిల్లలకు సహాయపడాలనే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా బాలవిహార్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. శ్రీగిరిలో దీని రెండవ వారం విజయం, భవిష్యత్ తరాలను పోషించడంలో సమాజం యొక్క నిబద్ధతకు నిదర్శనం.

## ప్రజలను నిండా ముంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**మండల బూత్ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి**









**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఆగస్టు 24**

మండల పరిధిలోని జమ్మి దోర్నాల గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జమ్మిదారుల సర్పంచి కొంగరి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజలకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై వివరించారు. ఈ సందర్భంగా మండల బూత్ కన్వీనర్ జి .రమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నో అబద్ధపు హామీలను ప్రజలకు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు పథకాలను ఎగ్గొట్టే కార్యక్రమం చేపట్టారని ఆయన దుయ్య బ ట్టారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఆడబిడ్డ నిధి దీపం పథకం శ్రీ శక్తి తదితర పథకాల పేరుతో ప్రజలను మోసగించి ప్రజలకు వాటి ఫలాలను అందించకుండా ఇప్పటికే ఒక సంవత్సరకాలం ఎగ్గొట్టడం జరిగిందని అదేవిధంగా అరకొరగా పథకాలను అమలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. ఈ కూటమి మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటి కార్యక్రమాన్ని చేపట్టి స్కానర్ ద్వారా ప్రతి కుటుంబానికి వెళ్లి వారికి అందినటువంటి ఫలాలు రావలసినటువంటి ప్రతిఫలాల గురించి వివరంగా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కనుక ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో ఉధృతంగా కొనసాగుతుందని ప్రజలను చైతన్యవంతులను చేసి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండ కట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బోయపాటి ఆవులయ్య. చాట్ల గంగయ్య. బాలు. రాజేష్. మండల సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి సోషల్ మీడియా సభ్యులు వైఎస్ఆర్సిపి కార్యకర్తల అభిమానులు తరగతులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించే లక్ష్యంగా బోరు పాయింట్ ఏర్పాటు

**సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, బొబ్బూరి రమేష్**





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 24**

మండల కేంద్రంలో జండా బావి దగ్గర గల బోరు చెడిపోవడంతో గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించి వెంటనే ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్పంచ్ శ్రీరాం పద్మావతి, టిడిపి సీనియర్ నాయకులు బొబ్బూరి రమేష్ నూతన బోరు పాయింటు వేయించి మోటార్ ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం ను కల్పించారు అనంతరం మురికి కాలువలు నిండిపోవడంతో సి ఎస్ పురం నుండి పామూరు వెళ్లే రోడ్డు పైకి నీరు చేరి రోడ్డుపై వెళ్లే వాహనాదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి వెంటనే జెసిబి తో సైడు కాలువలను శుభ్రపరిచే చర్యలు చేపట్టి మురికి నీరు బయటకి పంపించారు ఈ సందర్భంగా ప్రజలు వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, జగన్నాథం లక్ష్మీదేవి, మండల టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు కూటగుళ్ళ మహబూబ్ బాషా, సంగిశెట్టి వాసు, రేనాటి వెంకటేశ్వర్లు, బలబద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఆటోలు వద్దు- ఆర్ టి సి బస్సులే ముద్దు అంటున్న మహిళా ప్రయాణికులు.

## ఆర్టీసీ బస్సుల కొరకు ఎదురుచూస్తూ ,వేచి ఉంటున్న మహిళా ప్రయాణికులు.

## ప్రయాణికుల కోసం పడిగాపులు కాస్తున్న ఆటోవాలాలు.









**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 21.**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 తేదీ నుంచి అమలు చేసిన స్త్రీ శక్తి పథకం( మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం) తో మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆటోలు వద్దు – ఆర్టీసీ బస్సులే ముద్దు అంటూ ఈనెల 16వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్నారు. కొమరోలు నుంచి గిద్దలూరు, నంద్యాల, ఒంగోలు, కంభం, మార్కాపురం, చింతలపల్లి పోరుమామిళ్ల తదితర ప్రాంతాలకు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కొమరోలు –గిద్దలూరు మధ్య ఆర్టిసి బస్సుల కొరత ఎక్కువగా ఉన్నందువల్ల ప్రయాణికులు ఆటోలపై ఆధారపడి రాకపోకలు సాగిస్తుండేవారు. దీనితో ఆటోల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వచ్చింది. ఆర్టీసీ బస్సులో కొమరోలు నుంచి గిద్దలూరు 30 రూపాయలు ఛార్జి కాగా, ఆటోవాలాలు కూడా అదే చార్జీతో ప్రయాణికులను గిద్దలూరుకు చేరుస్తున్నారు. దీనితో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం ఎదురు చూడకుండా అందుబాటులో ఉన్న ఆటోలు ఎక్కి వెళ్తుండేవారు. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం హామీకి స్త్రీ శక్తి పథకం అనే పేరు పెట్టి నెరవేర్చారు. ఈ నెల 15 తేదీ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టారు. దీనితో పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ తదితర మరో రెండు రకాల బస్సులలో మహిళలు, బాలికలు, ఉచితంగా ప్రయాణం సౌకర్యం కలిగింది. నిన్న మొన్నటి వరకు ఆటోలలో ప్రయాణించే మహిళా ప్రయాణికులు 16వ తేదీ నుంచి ఆటోలకు స్వస్తి చెప్పి ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. గతంలో ఆర్టీసీ బస్సు రావడం కొంత ఆలస్యమైతే అప్పటివరకు వేచి చూడకుండా అందుబాటులో ఉన్న ఆటోలో ఎక్కి గిద్దలూరు కు వెళ్లేవారు. అయితే శనివారం నుంచి మహిళా ప్రయాణికులు ఆటోలు అందుబాటులో ఉంటున్నప్పటికీ వాటి వైపు కన్నెత్తి చూడకుండా ఆర్టీసీ బస్సు రాక కోసం ఓపికగా ఎదురుచూస్తూ వేచి ఉంటున్నారు. ఆర్టీసీ బస్సు రాగానే ఉత్సాహంగా బస్సులో ఎక్కి సంతోషంగా ప్రయాణిస్తూ, ఇక ఆటోలు వద్దు– ఆర్టీసీ బస్సులే ముద్దు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. దీనితో ఆటో నిర్వాహకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. స్త్రీ శక్తి పథకం అమలులోనికి రాకముందు కూడా కొమరోలు గిద్దలూరు మధ్య నడిపే ఆటోవాలాలకు అరకొరగా ట్రిప్పులు పడేవి. దీనితో సాయంత్రానికి మూడు లేదా నాలుగు వందల రూపాయలతో తృప్తిపడి ఇళ్లకు వెళ్లేవారు. అయితే ఈనెల 15వ తేదీ నుంచి స్త్రీ శక్తి పథకం అమల్లోకి రావడంతో ఇక 16వ తేదీ నుంచి ఆటోవాలాలకు గిరాకీ అంటూ లేకుండా పోతున్నది. దీనితో వారు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు. మహిళా ప్రయాణికులతో పాటు బాలికలకు ,విద్యార్థినీలు కూడా ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. దీనితో కండక్టర్లు కూడా ఈనెల 16వ తేదీ నుంచి మహిళా ప్రయాణికులకు , బాలికలకు, వారి వద్ద గల ఆధార్ కార్డులను పరిశీలించి,జీరో టికెట్లు కొట్టి ఉచిత ప్రయాణానికి సహకరిస్తున్నారు. ఇక పురుషులు మాత్రం చార్జీ భరించడం తప్పదు అన్నట్లుగా అందుబాటులో ఉండే ఆటోలు, ప్రైవేటు వాహనాలు లేదా ఆర్టీసీ బస్సులలో చార్జీలు చెల్లించి ప్రయాణిస్తున్నారు. మహిళలతో పాటుగా సీనియర్ సిటిజనులైన పురుషులకు కూడా ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు సీనియర్ సిటిజెన్లు కోరుతున్నారు.

# హద్దులు దాటితే చర్యలు తప్పవు చల్లపల్లి

**సి ఐ ఈశ్వరరావు**

**డి జె లకు అనుమతి లేదు**





**చల్లపల్లి, పెన్ పవర్ రిపోర్టర్ ఆగస్టు 24**

ఆదివారం సాయంత్రం చల్లపల్లి సి ఐ కె ఈశ్వరరావు ఎస్ఐ సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బంది తొ వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాటు చేసిన పందిరిలను సందర్శించి యువతకు తగు సూచనలు చేశారు వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా పోలీసు అధికారులు ఆదివారం సాయంత్రం అనుమతించిన వినాయక పందిరిల వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ – ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసులకు సహకరించాలని యువత మద్యం సేవించి ర్యాలీలు లాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వినాయకుల పందిరిల వద్ద యువత డీజే లు మైక్ సెట్ లో పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని తగు సూచనలు చేశారు ప్రజల భద్రత కోసం ప్రతి క్షణం పోలీస్ టీం పరివేక్షణలో ఉంటుందని యువతకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్సై సుబ్రమణ్యం ట్రైనింగ్ ఎస్సై పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు వితరణ

**– 9 లక్షల రూపాయల విలువ కలిగిన లాప్ టాప్‌లు, ఆరు లక్ష రూపాయల స్కాలర్షిప్ ల పంపిణీ**

**– పాల్గొన్న ఏపీ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 24**

ఒంగోలులోని బృందావనం కల్యాణ మండపంలో ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి 9 లక్షల రూపాయల విలువ కలిగిన లాప్ టాప్ లు, ఆరు లక్ష రూపాయల స్కాలర్షిప్ లను ఆదివారం పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ తాను ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పేద కమ్మవారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిష్కరించడానికి కమ్మ కార్పొరేషన్ కార్యాలయంలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తానని, కమ్మ సంఘం తరపున మిగిలిన కులాలలో ఉన్న పేదవారికి కూడా సహాయం చేయాలని ఆయన కోరారు. మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ద్వారా నిధులను కేటాయించి పేద కమ్మవారికి సహాయం అందే విధంగా చర్యలు చేపట్టవలసిందిగా కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. పేరుకు కమ్మ సంఘం అయినా అన్ని కులాల వారికి సహాయం చేస్తున్నామని తెలియజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ సంఘ సభ్యులు అందరూ కష్టపడి పని చేస్తూ సంఘ పురోభివృద్ధికి పాటుపడుతున్నారని, సెప్టెంబర్ సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న సర్వసభ్య సమావేశంలో నూతన పర్మినెంట్ కమిటీని ఎన్నుకుంటారని తెలియజేశారు. తదుపరి గౌరవాధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు, పావులూరి బాపయ్య, అబ్బూరి నవీన్, కాట్రగడ్డ రఘు, అధికార ప్రతినిధి రావుల పద్మజ, మహిళ అధ్యక్షురాలు వడ్డేంపూడి సుజాత, సంఘ సభ్యులు గోగినేని శ్రీను, కిషోర్, కాశీరావు, మండవ సుబ్బారావు, మోటుపల్లి వెంకటేశ్వర్లు, కరిచేటి చంద్రశేఖర్, వీరబ్రహ్మం, నరసింహారావు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, విద్యాసంస్థల ప్రతినిధులు, కమ్మ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




## ఎన్నికల మెన్ కమిటీ సభ్యులకు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికిన రావిపాటి సాయి కృష్ణ...





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 24**

గుంటూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన గుంటూరు జిల్లా పార్టీ కమిటితో పాటు పార్టీ అనుబంధ సంఘాల కమిటి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా వచ్చిన 3– మెన్ కమిటీ సభ్యులు అయిన రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ , గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు , విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు జిడిసిసి బ్యాంక్ చైర్మన్ కిమిడి నాగార్జునకు పుష్ప గుచ్చాలతో ఘన స్వాగతం పలికి "వన్ టు వన్" జరిగిన సమావేశంలో నా యొక్క అభ్యర్ధనను తెలియజేయటం జరిగింది.

# నియోజకవర్గ, పట్టణ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం కమిటీ కార్యవర్గాల ఎన్నిక ఏకగ్రీవం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 24:**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా నియోజకవర్గ, పట్టణ వాణిజ్య కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షులుగా అరవపల్లి వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా తవ్వ నాగమల్లేశ్వరరావు మరియు పట్టణ వాణిజ్య విభాగం కమిటీ అధ్యక్షులుగా కొలిశెట్టి రంగనాథ్, ప్రధాన కార్యదర్శి గా ఊటుకూరి చంద్ర లను ఎన్నుకోవడం. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మురకొండ మల్లిబాబు, కనమర్లపూడి రమేష్, కొత్త కోటేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉచిత సేవలకు స్థానికుల సహకారం

**వేటపాలెం, పెన్ పవర్, ఆగస్టు 24**

వేటపాలెం మండలం పందిళ్లపల్లిలో పరిసర ప్రాంతాల, మండలాలకు చెందిన వారికి ఉచిత వైద్య సేవలు అందజేస్తున్న పమిడాల సుబ్బారావు ఇలియాస్ షారుఖాన్ కు ఆదివారం స్థానికులు సంబంధించిన మందుల కిట్లను అందజేశారు. గ్రామ పెద్దలు కోలా బలరామయ్య కుమారుడు శ్రీనివాసరావు తన తల్లి అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం 6000 రూపాయలు విలువగల గాయాలకు కట్లు కట్టేందుకు ఉపయోగపడే సామగ్రిని మందులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంధాని శ్రీనివాసరావు, ఇనమనమెల్లూరు గ్రామస్తులు మున్నూరు వెంకటేశ్వర్లు, బిట్టు విజయ లక్ష్మి వాటుపల్లి గోపాలం, పింజలవెంకటేశ్వర్లు, వేటపాలెం గ్రామస్తులు సోమన కృష్ణ, కర్ణ భాస్కరరావు తదితర పేషెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీశ్రీ నాగరపమ్మ తల్లి జల్దీ కొలుపు మహోత్సవ వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 24**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ నాగరపమ్మ తల్లి ఆలయంలో ఆదివారం జల్ది కొలుపు మహోత్సవ వేడుకలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు ఆలయంను విద్యుత్ దీపాలతో అలంకరించారు ఈ సందర్భంగా ఉదయం నుంచే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు గణపతి పూజ, అభిషేకాలు, పుట్ట దగ్గర ప్రత్యేక పొంగళ్ళు సమర్పించారు అనంతరం మేలుకొలుపుట ప్రత్యేక కార్యక్రమం తదుపరి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సంప్రదాయబద్ధంగా జల్దీ స్థానం నిర్వహించారు బొల్లి ఆవుల వీరంగం భక్తులను అలరించింది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పూర్వ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## అనివేటి మండప నిర్మాణానికి పొత్తూరి వితరణ







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 24**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. ఆదివారం కందుకూరు లో ఉద్యోగం చేసి ప్రస్తుతం గుంటూరు పట్టణం లో స్థిర నివాసం ఉంటున్న పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పొత్తూరి శ్రీనివాసరావు, ధర్మపత్ని శ్రీమతి వెంకట గౌరీ ప్రసన్న రూ. 25,001 వారి కుమార్తె కనక దుర్గ సాయి సింధూర, అల్లుడు కోసూరు వెంకట సత్య రాహుల్, మనుమరాలు చిరంజీవి సరయు రూ. 25,001మంచిరాజు వెంకట మురళీమోహన్ ద్వారా అమ్మవారి దేవాలయం అనివేటి మండపం నిర్మాణం కొరకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు లకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# నేరాల కట్టడికి గస్తీ ముమ్మరం చేయండి

### విధినిర్వహణలో అలసత్వం వద్దు -పీసీ పల్లి స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన డివిస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

### పలు రికార్డులు, ఫైల్స్ తనిఖీ -స్టేషన్ సిబ్బంది కి నుతన టెక్నాలజీపై సలహాలు సూచనలు చేసిన డివిస్పీ

### ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకై పనిచేయండి -డివిస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్
















**పీసీపల్లి పెన్ పవర్ ఆగస్టు 24**

నేరాల కట్టడికి గస్తీ ముమ్మరం చేసి , విధుల పట్ల అలసత్వం వీడి లా అండ్ ఆర్డర్ పై సక్రమంగా అమలు చేయాలని కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ అన్నారు .వార్షిక తనిఖీలో భాగంగా కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ స్థానిక పెద చెర్లోపల్లి పోలీస్ స్టేషన్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలును, గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, రిసెప్షన్ కౌంటర్ నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ విధానం, మహిళా సహాయక కేంద్రం, రికార్డ్స్, సీడీ ఫైల్స్ మరియు తదితర అంశాలను సమీక్షించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసి ఎస్సై కోటయ్య కి పలు సూచనలు చేసారు. 194 బిఎన్ఎస్ఎస్ మిస్సింగ్ కేసులు మరియు పాత పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. నేరాలు కట్టడికి గస్తి ముమ్మురం చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతర గస్తీ నిర్వహించేటట్లు, నైట్ బీట్ డ్యూటీ చేస్తున్న సిబ్బందిని తరచూ అప్రమత్తంగా చేయాలన్నారు . డయల్-112 ఫిర్యాదులు రాగానే వెంటనే స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరించేటట్లు చూడాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత ముందస్తు చర్యలు తీసుకోవాలని, విరివిగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, స్టేషన్ లో వివిధ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. విధుల పట్ల అంకితభావంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు సిసి కెమెరాల పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఇంకా కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ పై విస్తృతంగా స్కూల్/కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి, సైబర్ నేరాలపై ప్రజలు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా స్టేషన్ సిబ్బందితో పెరేడ్ నిర్వహించి వారికి తగు సలహాలు సూచనలు చేశారు. వినాయక చవితి సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలందరూ వినాయక చవితిని సంతోషంగా జరుపుకోవాలని, అదేవిధంగా విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నిమజ్జనానికి వెళ్లేటప్పుడు పోలీసు వారు ఇచ్చే సూచనలు పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని తెలిపారు. వినాయక నిమజ్జనాల సందర్భంగా ఎక్కడైనా గొడవలు జరిగినట్లయితే అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు. ఈ తనిఖీలలో కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఖాజావలి ఉన్నారు.

# మెగా డీఎస్సీలో ప్రతిభ కనపరచిన అభ్యర్థులకు అభినందనలు వెల్లువ

### బీసీ ఈ కేటగిరిలో దాదాపుగా పోస్టుకు ఎంపిక కానున్న

### అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ మహమ్మద్ బడేమియా.

### జిల్లాస్థాయిలో 3వ ,17వ ,103వ ర్యాంకులు సాధించిన అభ్యర్థులు.







**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 24**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 2025 మెగా డిఎస్సీ ఫలితాలలో కొమరోలు మండలానికి చెందిన పలువురు అభ్యర్థులు ప్రతిభ కనపరచి ఉపాధ్యాయ ఉద్యోగాల పోస్టులకు ఎంపిక కానున్నారు. 2024 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 16 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటిస్తామని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు .అందుకు అనుగుణంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 2025 డీఎస్సీని ప్రకటించారు. పరీక్షల అనంతరం ఈనెల 23న డీఎస్సీ ఫలితాలు విడుదల చేశారు. ఆ ఫలితాలలో కొమరోలు మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు( ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు) మెగా డీఎస్సీ ఫలితాలలో ప్రతిభ కనబరచి మండల, జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించారు. కొమరోలు పట్టణంలోని నిరుపేద కుటుంబానికి చెందిన స్వర్గీయ షేక్ మహమ్మద్ రఫీ (స్వర్గీయ మురాషా వలి కుమారుడు) జ్యేష్ట పుత్రిక షేక్ హాజీజున్నిసా బేగం ఎస్ జి టి విభాగంలో 91 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ఎస్జీటీలో మూడో ర్యాంకు, మండల స్థాయిలో ప్రథమ ర్యాంకును పొందింది. కొమరోలు మండలం కే బొంతపల్లి గ్రామానికి చెందిన మజ్జారి శ్రీనివాసులు ఎస్జీటీ విభాగంలో జిల్లా స్థాయిలో 17 వ ర్యాంకు ,సాధించారు.కాగా అల్లినగరం గ్రామానికి చెందిన గోల్కొండ చాంద్ బాషా కుమారుడు (స్వర్గీయ గోల్కొండ అబ్దుల్ రెహమాన్ మనుమడు) గోల్కొండ మహమ్మద్ బడేమియా జిల్లా స్థాయిలో 103వ ర్యాంకు సాధించారు. కాగా ప్రకాశం జిల్లాలో గణితం స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఓపెన్ కేటగిరీలో 94 ఉండగా, వాటిల్లో బీసీ.ఈ కి నాలుగు పోస్టులు కేటాయించారని తెలిసింది. మహమ్మద్ బడే మియా బీసీ ఈ కేటగిరిలో మూడవ స్థానంలో ఉండటం వలన జిల్లా స్థాయిలో 103వ ర్యాంకు సాధించినప్పటికీ ఆయనకు బీసీ ఈ కేటగిరిలో గణితం స్కూల్ అసిస్టెంట్ పోస్టు దాదాపు ఖరారు అయినట్లేనని పలువురు అంచనాలు వేసి బడే మియాకు అభినందనలు తెలుపుతున్నారు. మెగా డీఎస్సీ లో ప్రతిభ కనపరచిన అభ్యర్థులు ఎంపిక ఖరారు పత్రాల కోసం ఎదురుచూస్తూ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొరకు ఒంగోలుకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 2025 డీఎస్సీలో ప్రతిభ కనపరిచి ఉపాధ్యాయ పోస్టుల బెర్తులు కన్ఫామ్ చేసుకొని మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించిపెట్టిన అభ్యర్థులను మండలంలోని విద్యాశాఖ అధికారులు ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పలువురు రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని ముగ్గురికి రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ -ఎమ్మెల్యే నసీర్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.24**

సీఎంఆర్ఎఫ్ ఆరోగ్యప్రదాయిని అని, గుంటూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యానికి రక్షగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఆదివారం ముగ్గురు లబ్ధిదారులకు రూ.5 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా నిధులు అందిస్తున్నామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చినా ఆదుకుంటున్నామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఏడాది కాలంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో అధునాతన వైద్య పరికరాలు సమకూర్చామని తెలిపారు. వివిధ విభాగాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి, పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేస్తున్నామని అన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# విక్కుర్తిని కలసిన పెన్ జర్నలిస్టు యూనియన్ నేతలు

**పెన్ పవర్ చల్లపల్లి ఆగస్టు 24**

దివి ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి వాడిగా గుర్తింపు పొందిన విక్కుర్తి వీరరాఘవయ్య ట్రస్టు చైర్మన్, పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాస్ గారిని పెన్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో విక్కుర్తి వెంకట శ్రీనివాస్ గారిని పెన్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నేతలు బడే ప్రభాకర్ గారు, సింహాద్రి కృష్ణప్రసాద్ గారు, గరికిపాటి వెంకట సాంబశివరావు గారు, లేబాక నాగేశ్వరరావు గారు, బీడీఆర్ ప్రసాద్ గారు, రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం గారు, గడ్డిపాటి సుధీర్ బాబు తదితరులు కలిసి వారి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు అరుదైన గౌరవం

- తెదేపా కార్యకర్తలే కుటుంబ సభ్యులు
- కార్యకర్తల గౌరవాన్ని పెంచేందుకే పదవులు
- కోటికి పైగా సభ్యత్వాలు టిడిపి సొంతం
- రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా సీఎం చంద్రబాబు అడుగులు
- గాడితప్పిన రాష్ట్రాన్ని ఏడాదిలోనే అభివృద్ధిలో పరుగులు
- జగన్ విధ్వంసాన్ని పూడుస్తున్న సీఎం చంద్రబాబు
- భావితరాలకు అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని అందించేలా చంద్రబాబు కృషి
- వైసీపీ పాలనలో రాష్ట్రం ఐదేళ్లు వెనక్కి
- అనకాపల్లి పార్లమెంట్ సంస్థగత నిర్మాణ సమావేశంలో పరిశీలకులు ఎమ్మెల్యే ఏలూరి







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 24:**

దేశంలోనే కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీగా తెలుగుదేశం పార్టీ అరుదైన గుర్తింపు పొందిందని , ఇది కార్యకర్తల సంక్షేమంలో ముఖ్య భూమిక పోషిస్తుందని... తెలుగుదేశానికి కార్యకర్తలే కుటుంబ సభ్యులని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం అనకాపల్లి పార్లమెంట్ సంస్థగత నిర్మాణ సమావేశం పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి పార్టీ పరిశీలకులుగా ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అరుదైన గౌరవం కల్పించే పార్టీ తెలుగుదేశమని, ప్రతి కార్యకర్తకు పార్టీ అనుక్షణం అండగా ఉంటుందన్నారు. "కార్యకర్తలే తెలుగుదేశానికి కుటుంబ సభ్యులు. వారిని గౌరవించడం, ప్రోత్సహించడం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యకర్తల గౌరవాన్ని పెంచేందుకే వారికి పదవులు ఇవ్వడం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు తప్పక ఇస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా కార్యకర్తలు చేరడం, పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. వైసిపి అరాచకాలను ఎదురొడ్డి ప్రజలకు సభాపతి అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి అనిత, సీనియర్ నేతలు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, దాడి వీరభద్రరావు, చలపతిరావు అండగా నిలిచారని కొనియాడారు. హోంమంత్రి అనిత తెలుగు మహిళా అధ్యక్షురాలుగా మహిళలకు అండగా నిలిచి రక్షణ కవచంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేలా, కార్యకర్తలు నాయకులు అధినేత చంద్రబాబును సీఎంగా చేసేందుకు చేసిన పోరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పార్టీ కోసం సమర్థవంతంగా, అంకితభావంతో, నిస్వార్థంగా కార్యకర్తలు నాయకులు కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, గాడితప్పిన రాష్ట్రాన్ని కేవలం ఏడాదిలోనే అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నట్లు వెల్లడించారు. జగన్ విధ్వంస పాలనతో వెనుకబడిన రాష్ట్రాన్ని పూడ్చి, భావితరాలకు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారని వెల్లడించారు. పార్టీ పదవుల విషయంలో సీనియర్లకు గౌరవప్రదంగా ప్రాధాన్యతనిస్తూ, యువతకు అవకాశాలు కల్పించడం, మహిళలకు పెద్దపీట వేయడం ద్వారా తెలుగు దేశం పార్టీ సుస్థిరంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఇన్చార్జులు నాయకులు, కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తొలుత నూకలంబికా ఆలయంలో హోంమంత్రి అనిత తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యే ఏలూరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు శ్రీనివాసులు రెడ్డి, దేగల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కాసిం నాయుడు, ఎలమంచి టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, పిల శ్రీనివాసరావు, దాడి వీరభద్రరావు, దళపతిరావు, దాడి రత్నాకర్ రావు, చింతకాయల రాజేష్, గండి వంశీ, కోటిన బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా సండే ఆన్ సైకిల్ ర్యాలీని ఘనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది
- సైక్లింగ్ వలన మానసిక ప్రశాంతత చేకూరి శారీరక రుగ్మతలు అదుపులో ఉంటాయి
- సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనది -జిల్లా ఎస్పీ తుషార్ డూడి







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 24:**

సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనదిగా ఉండటంతో పాటు, మానసిక ఒత్తిడిని నియంత్రించడంలో, శారీరక దృఢత్వాన్ని మరియు వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం, మరియు కాలుష్య నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీను నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. ఆదివారం ఉదయం బాపట్ల పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం, చీలిరోడ్డు, మున్సిపల్ కార్యాలయం, పాత బస్టాండ్, గడియార స్థంభం సెంటర్, అంబేద్కర్ విగ్రహం వరకు సాగి, మళ్లీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది. అనంతరం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యోగాసనాలు చేసి ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా (సండేస్ ఆన్ సైకిల్) కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఘనంగా ప్రారంభించామన్నారు. ప్రకృతితో స్నేహపూర్వకంగా ఉండే జీవనశైలి (ఎకో ఫ్రెండ్లీ) పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యానికి మేలు చేసేందుకు తోడ్పడుతోందని, పర్యావరణాన్ని రక్షించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గుండె సంబంధిత రోగాల నివారణ, మధుమేహ నియంత్రణ, ఒత్తిడిని తగ్గించడం, శరీర బరువు నియంత్రణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు సైక్లింగ్ ద్వారా పొందవచ్చని వివరించారు. పోలీస్ ఉద్యోగం నిత్యం ఒత్తిడితో కూడుకున్నదనీ, అలాంటి పనిలో ఆరోగ్యంగా ఉండేందుకు సైక్లింగ్ వంటి వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. శారీరకంగా శక్తివంతంగా తయారయ్యేందుకు కూడా ఇది ఒక మంచి మార్గమని పేర్కొన్నారు. స్నేహితులు, బంధువులు, ఉద్యోగస్తులు సమూహాలుగా సైక్లింగ్ చేయటం వలన వారి మధ్య ఐక్యత, భావాలు, స్నేహ సంబంధాలు మరింత మెరుగవుతాయన్నారు. ప్రస్తుత సమాజంలో వాహనాల వాడకం పెరిగిన కొద్దీ వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం, వాతావరణ మార్పులు గణనీయంగా పెరిగిపోతున్నాయని, ఇవన్నీ మన ఆరోగ్యంపై మరియు భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వెల్లడించారు. ఈ పరిస్థితికి ప్రత్యామ్నాయంగా సైకిల్ వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని, సైక్లింగ్‌ను ఆరోగ్యకర అలవాటుగా ప్రజల్లో అలవరచేందుకు ప్రతి ఆదివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ర్యాలీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ రోజు నిర్వహించిన ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలు, ఇతర శాఖల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులను భాగస్వాములుగా చేసుకొని మరింత విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి పి.విజయ సారథి, బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల టౌన్ సిఐ రాంబాబు, రూరల్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# 17 మందికి రూ. 1కోటి 40 లక్షల రుణాలు

**-అందించిన ఎమ్మెల్యే ఆనందబాబు.**



**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 24**

భట్టిప్రోలు మండల గ్రామమైన సూరేపల్లి లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ పరిధిలోని రైతులకు ఆదివారం రుణాలను అందించారు. సూరేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులకు 2025-2026 సంవత్సరానికి గాను 17 మంది రైతులకు సిసి,మరియు వ్యవసాయ రుణాల క్రింద మొత్తం రూ 1,40,00,000 ల చెక్కులను పోలిట్ బ్యూరో సభ్యులు- మాజీ మంత్రివర్యులు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన త్రిమన్ కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి రైతుల అవసరాలకు అనుగుణంగా ఇరువుల కొరత రాకుండా అవసరానీ కి అనుగుణంగా ఎరువులను రైతులు పొందాలని ఆయన తెలిపారు. అవసరానికి మించి కృత్రిమ కొరతను సృష్టించకుండా సహకరించాలని ఆనంద బాబు ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ప్రక్క రాష్ట్రం తెలంగాణలో ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నదని ఆ కొరత రాకుండా, కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సూరేపల్లి,భట్టిప్రోలు పిఏసిఎస్ అధ్యక్షులు గోవర్ధనగిరి సుధాకర్, పరుచూరి రమేష్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,నాయకులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు, పరుచూరి భాస్కరరావు, జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి,జి నవీన్,జి రవిచంద్ర, సంఘ డైరెక్టర్లు తాతా పోతురాజు,వేజెండ్ల సోమశేఖర్,సంఘ సీఈవో బుర్ర శ్రీనివాసరావు,భట్టిప్రోలు మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



# జగన్.. వైసీపీ నుంచి రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే

## దుష్ప్రచారాన్ని నమ్ముకున్న వైసీపీని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి. నరసరావుపేట పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 24**

జగన్ .. వైసీపీనేతలు సహా వారు పెంచిపోషిస్తున్న అవినీతి మీడియా... కూటమిప్రభుత్వ సుపరిపాలనపై, ప్రజలు ఆదరిస్తున్న పథకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో టీడీపీ శ్రేణులు మరింత చురుగ్గా వ్యవహరించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం నరసరావుపేటలోని నవయుగ ఫంక్షన్ హాల్లో జరిగిన పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ప్రత్తిపాటి. పార్లమెంట్ పరిశీలకులుగా పార్టీ నాయకత్వం నియమించిన జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఏపీ.ఎస్. ఆర్.టీ.సీ చైర్మన్, మాజీఎంపీ కొనకళ్ల నారాయణరావు, పార్టీ రాష్ట్ర నాయకులు మందలపు రవి, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తో కలిసి పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి నేతలు మాట్లాడారు.

**దుష్ప్రచారం చేస్తున్న వైసీపీపై టీడీపీ శ్రేణులు రాజీలేని పోరాటం చేయాలి**

ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ అనే విషనాగు... వైసీపీ అనే విషవృక్షం బారి నుంచి రాష్ట్రాన్ని, ప్రజల్ని కాపాడాల్సిన బాధ్యత టీడీపీ పైనే ఉందన్న ప్రత్తిపాటి.. వైసీపీని ప్రజలు రాష్ట్రం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని చెప్పారు. ప్రజల సంతోషం.. సంక్షేమం కోసం నిబద్ధతతో పారదర్శకంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్న వైసీపీపై పార్టీ శ్రేణులు రాజీలేని పోరాటం చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భావితరాల సంక్షేమం.. రాష్ట్రప్రగతికోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని, ఆయన కష్టాన్ని.. శ్రమను ప్రజలు అర్థం చేసుకోవాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో చీఫ్ విప్ జీ.వి. ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలకు చట్టాలు చుట్టాలు కాదు

## ఉద్యోగుల పట్ల కొందరు ఎమ్మెల్యేల తీరు తీవ్రగర్హనీయం

## దళిత ఉద్యోగులపై దాడులు,వేధింపులపై ఎన్జీవో,జెఎసి నాయకులు నోరు మెదపరేం?

**చల్లపల్లి పెన్ పవర్ ఆగష్టు 24**

రాష్ట్రంలో కొందరు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు చట్టాలను చుట్టాలుగా భావిస్తూ దళితఉద్యోగులపై దాడులు,వేధింపులకు పాల్పడడం తీవ్ర గర్హనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. అమరావతిలో సురేష్ బాబు మాట్లాడుతూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీఉద్యోగుల దాడి చేయటం, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దళిత ప్రిన్సిపాల్ సౌమ్య పై వేధింపుల అంశం తదితర ఘటనలు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులలో అభద్రతాభావాన్ని కలిగించేలా ఉన్నాయని తెలిపారు.చట్టాలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులలే ఈవిధంగా వ్యవహరించటం అత్యంత బాధాకర మన్నారు. కెజిబివి ప్రిన్సిపాల్ సౌమ్య ను వేధింపులకు గురిచేయటమే కాకుండా,ఆమె వ్యక్తిగత జీవితం,ఉద్యోగ ట్రాక్ రికార్డ్ గురించి ప్రచారమాధ్యమాల్లో అవమానకరంగా మాట్లాడటం ఎమ్మెల్యే కూన రవికుమార్ కు సమంజసం కాదన్నారు.ఉద్యోగులు ప్రజా ప్రతినిధులకు బానిసలు కాదనే విషయం గమనించాలని హితవు పలికారు.ఏపీ జాయింట్ కౌన్సిల్ లో సభ్యత్వం కలిగి ఉద్యోగుల హక్కులు,సంక్షేమం కోసం పాటు పడతామంటూ రోజూ ఆన్ డ్యూటీ సౌకర్యం పొందుతున్న ఎన్జీవో,ఇతర జేఏసీ నేతలు దళిత ఉద్యోగులు,అధికారులపై జరుగుతున్న వేధింపులు, దాడుల గురించి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.గతంలో డాక్టర్ సుధాకర్ పై దాడితో పాటు ఏ ఒక్క ఘటనలో కూడా సంఘాలు ఖండించిన దాఖలాలు లేవని వాపోయారు.ఎస్సీ,ఎస్టీ అధికారులు,ఉద్యోగుల సమస్యల పట్ల జేఏసీనాయకుల పక్షపాతం, వివక్షపూరిత వైఖరిని ఉద్యోగులు గమనించాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల పట్ల వేధింపులు,దాడులను ధైర్యంతో ఎదుర్కోవాలని సురేష్ బాబు ఉద్యోగులకు పిలుపునిచ్చారు.ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.శ్రీశైలంలో జరిగిన దాడి ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ లు స్పందించిన తీరు అభినందనీయమని సురేష్ బాబు ప్రశంసించారు.



# గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలి -డొక్కా మాణిక్య వరప్రసాద్



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.24.**

ఆదివారం గుంటూరు బ్రాడీపేట్ లో గల సిపిఎం. మీటింగ్ హాల్లో సామాజిక రాజకీయ ఉద్యమ నేతలు, రాజకీయ పార్టీల నేతలు, కవులు, కళాకారులు, సాహితీ వేత్తలతో జాషువా జిల్లా సాధనకు మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో భౌగోళిక, సామాజిక,రాజకీయ, సాంస్కృతిక అంశాలతో పాటు ప్రభుత్వ పాలనకు సౌలభ్యంతో జిల్లాల పునర్నిర్మాణం జరగాలని, గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లను సరిచెయ్యాలని , సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. పద్మభూషణ్ , విశ్వనరుడు, మహాకవి గుర్రం జాషువా పేరుతో గుంటూరు లేదా పల్నాడు జిల్లాకు పేరును రౌండ్ సమావేశం ఏకగ్రీవం గా తీర్మానించింది. జిల్లా సాధనకు డొక్కా మాణిక్య వరప్రసాద్ చైర్మన్ గా, కొరివి వినయ కుమార్ కన్వీనర్ గా కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ కమిటీని వివిధ రంగాల ప్రముఖులతో విస్తృత పరచాలని, జిల్లా, మండల కేంద్రాల్లో సభలు , సమావేశాలు నిర్వహించాలని, జిల్లా కలెక్టర్లు కు గ్రీవెన్సుల్లో వినతి పత్రికలు అందించాలని నిర్ణయించారు. మంత్రులకు కమిటీకి సమగ్ర సమాచారంతో వినతి పత్రం అందచేయాలని ఈ సందర్భంగా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని కూడా నిర్ణయించారు. ఈసమావేశంలో ప్రముఖ కవులు పాపినేని శివశంకర్, రాణి శివశంకర్ శర్మ,, .ఆలా వెంకటేశ్వర్లు, ప్రముఖ విద్యావేత్తలు డి ఎ ఆర్ సుబ్రమణ్యం , కన్నా మాస్టరు, కట్టపోగు ఉదయ భాస్కర్ హై కోర్టు న్యాయవాదులు చందువోలు శోభారాణి, ఎలీషా , , బిసి నేత కేసన శంకర రావు, డి బి ఎఫ్ నేత మేళం భాగ్య రావు, రిటైర్డ్ డి ఐ జి బాలస్వామి, బిసి ఉద్యమ నేతలు ఉగ్గం సాంబశివరావు, పి.వి రమణయ్య, డాక్టర్. కోటేశ్వరరావు, ప్రముఖ ప్రజా కళాకారుడు రమణ, అధికార భాషా కమిషన్ సభ్యులు డా. కత్తి వెంకటేశ్వర్లు, శ్రీమతి మాధవి , యనమల నాగేశ్వరరావు, పరిసపోగు సునీల్, జయసుధ, షేక్ బషీర్ అహ్మద్, విప్పర్ల భాస్కర్, నాగమల్లేశ్వరావు, అత్తోట జోసఫ్, బిజెపి నాయకులు కొండముది భగవాన్ దాస్, ఏనుముల నాగేశ్వరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.




## దేగ ఈగల్ కన్నుతో ఉలిక్కిపడ్డ బాపట్ల బిలాస్పూర్ తిరుపతి ట్రైన్ లో 8కెజిల100 గ్రాములు గంజాయి పట్టుకున్న బాపట్ల ఈగల్ టీం జాయింట్ ఆపరేషన్

### అనుమానితలను విచారిస్తున్న జిఆర్పి పోలీసులు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 24**

ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ అకే రవి కృష్ణ ఆదేశాలమేరకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచనలమేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో భాగంగా ఆదివారం 3:00 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్లో బిలాస్పూర్ నుండి తిరుపతి ట్రైన్ 17481ను బాపట్ల నుండి చీరాల వరకు బాపట్ల ఆర్ పి ఎఫ్ ఎస్ఐ మనోజ్ కుమార్ రెడ్డి, బాపట్ల పట్టణ పోలీసులు ఏఎస్సై నరసింహ మూర్తి,పోతురాజు, చంద్రమౌళి,తిరుపతమ్మ, చీరాల జిఆర్పి ఎస్సై కొండయ్య,ఏఎస్సై కె శ్రీనివాస్ రావు, కానిస్టేబుల్ నాగార్జున, చీరాల ఆర్పీయఫ్ శ్రీనివాస్ రెడ్డి,బాపట్ల జిఆర్పి కానిస్టేబుల్ దేవమ్మ,స్వప్న, జి బి రమణ, డాగ్ స్క్వాడ్ టీం , ఈగల్ టీం దుర్గాప్రసాద్,సతీష్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

## ఆర్. డి. విల్సన్(శరత్ చంద్రకు) శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 24:**

చిలకలూరిపేట: ఎమ్మార్పీఎస్ పనిచేసిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. డి. విల్సన్, శరత్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు అడపా మోహన్ మాదిగ ప్రకటన విడుదల చేశారు. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కోటాలో తెలుగు, సంస్కృత అకాడమీ చైర్మన్ గా త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, విల్సన్, శరత్ చంద్ర గతంలో ఎమ్మార్పీఎస్ లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఎస్సీల సంక్షేమం కోసం వారు చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఇప్పుడు కొత్త బాధ్యతల్లో కూడా వారు సమర్థవంతంగా రాణించి, తెలుగు, సంస్కృత భాషల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విల్సన్, శరత్ చంద్రలకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ప్రయాణానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## యజ్ఞ హాస్పిటల్ కాకుమానులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో మొత్తం 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 24**

ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. యజ్ఞ శ్రీకాంత్ బెలంకొండ (జనరల్ – గుండె వైద్య నిపుణులు), డా. మాధవి చెలంకొండ (రేడియాలజిస్ట్), డా. బి. పవన్ కుమార్ (ఎముకలు, కీళ్ళ నిపుణులు) పాల్గొని రోగులకు ప్రత్యేక వైద్య సలహాలు ఇచ్చారు. ఉచితంగా రక్తపోటు, షుగర్, ఈసిజి, ఎక్స్-రే, బీపీ టెస్టులు నిర్వహించగా, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో యజ్ఞ హాస్పిటల్ ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం. ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్య సేవలు చేరాలని మా కృషి" అని తెలిపారు. హాస్పిటల్ తరపున శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ గంగానమ్మ దేవస్థానం నందు ఈరోజు ప్రత్యేక పూజలు మరియు మహా అన్నదాన కార్యక్రమం



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.24.**

గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం మరియు అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించటం అభినందించాల్సిన విషయమని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత నూతన కమిటీ వారు ఎంతో ఉత్సాహంగా గంగానమ్మ కమ్యూనిటీ హాల్ మరియు అపరకర్మల సత్రం ఎంతో అభివృద్ధి చేస్తున్నారని ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని కమిటీ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాఘవేంద్రరావు జాగర్లమూడి శ్రీనివాసరావు ,ప్రెసిడెంట్ కలిగిపూడి అంకమ్మరావు సెక్రటరీ కొణిదె దుర్గాప్రసాద్, ట్రెజరర్ గూడూరు వాసు, కమిటీ సభ్యులు చట్టు కనకారావు, పొదిలి రమేష్, రాచకొండ లక్ష్మయ్య, సాయిబాబు,బాల, దమ్మాటి భాస్కర్, ఈదర నాగేశ్వరరావు, పోతర్లంక భాస్కర్, మోపిదేవి రాజేష్, సంగేపు రాజేష్ , వెంకటేశ్వర్లు భిక్షమయ్య పలువురు పాల్గొన్నారు.